RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 01 మార్చి 2026 quicktodaynews.com

ఏరియా ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ

జనగామ, ఫిబ్రవరి 28 (క్విక్ టుడే న్యూస్):
బచ్చన్నపేట గ్రామ వాస్తవ్యులు ఈదులకంటి వెంకట్ రెడ్డి ఈదులకంటి పునీత శ్రీనాథ్ రెడ్డి శ్రీనిత రెడ్డి మానవతా దృక్పథంతో జనగామ ఏరియా ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు అన్న ప్రసాద వితరణ నిరుపేదలకు అందించినందుకు ఈదులకంటి వెంకట్ రెడ్డి ఈదులకంటి పునీత శ్రీనాథ్ రెడ్డి శ్రీనిత కి కుటుంబ సభ్యులకి స్నేహితులకి అమ్మ ఫౌండేషన్ టీం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో వెంకట్ రెడ్డి స్నేహితులు ఎండి ఖదీర్ బోడ కుంటి శీను జంగిడి సిద్ధులు అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, బల్ల శంకర్ ఏదునూరి శ్రీను చిన్న ,కొయ్యడ కవిత విశ్వ బ్లెస్సి తదితరులు పాల్గొన్నారు

మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు

జిపి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని జనగామ కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

బతుకమ్మ కుంట నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

జనగామ, ఫిబ్రవరి 28 (క్విక్ టుడే న్యూస్):
గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలను తీస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ విధానం వెంటనే రద్దు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది గ్రామపంచాయతీ కార్మికులను సమీకరించి అసెంబ్లీ ముట్టడిస్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఉ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారుజిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ కుంటనుండి కలెక్టరేట్ వరకు వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులతో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు కలెక్టరేట్ ఎదుట మహాధర్నా కార్యక్రమం మూడు గంటల పాటు కలెక్టరేట్ దద్దరిల్లెల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ఓరెత్తించారు స్థానిక పోలీస్ అధికారులు జోక్యం చేసుకోని ఇన్చార్జి డిపిఓ వసంత గారిని కలెక్టరేట్ ధర్నా వద్దకు పిలిపించారు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిపిఓ వసంత కు నాయకులు అందజేశారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వివరించారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారుఅనంతరం ధర్నా కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రం అధ్యక్షత అధ్యక్షత వహించగాముఖ్యఅతిథిగా తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ ఉవర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వలన గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని నైపుణ్యం లేని పనులు చేయించడంతో ఇప్పటికే సుమారు 300 మందికి పైగా ప్రమాదాలకు గురై గ్రామపంచాయతీ కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని చెల్లించడం లేదన్నారు వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు గ్రామపంచాయతీ అవసరాల మేరకు తీసుకున్న గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు ఆన్లైన్లో నమోదు చేయకుండా వేతనాలు చెల్లించకుండా వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో జీవో నెంబర్ 51 సవరణ అల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని పైన తీర్మానం చేయాలన్నారు గ్రామపంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేయాలని రెండో పిఆర్సి లో గుర్తించి కలిసావేతను నెలకు 26,000 చెల్లించాలన్నారు ప్రమాదాలలో మరణించిన కుటుంబాలకు 20 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉద్యోగ భద్రత కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు సిద్ధం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఉ వర్కర్స్ యూనియన్ జిల్లా మండల నాయకులు నారోజు రామచంద్రం పి మల్లేష్ యు రాజేష్ టీ యాకుబ్ సంగీ కరుణాకర్ ఎన్ యాకన్న జి రతన్ సింగ్ కే శ్రీనివాస్ ప్రభాకర్ నవీన్ జగన్ పి సుదర్శన్ ఎస్ వెంకన్న వెంకట్ రెడ్డి రాజ్ కుమార్ ఈ మహేందర్ ఆంజనేయులు 12 మండలాల చెందిన వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

ఆస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెన్స్ ,ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

జనగామ, ఫిబ్రవరి 28 (క్విక్ టుడే న్యూస్):
ఆస్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో ఈరోజు జనగామ పట్టణం లో గల స్థానిక జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు10వ తరగతి విద్యార్థులకు పెన్స్ ,ఎగ్జామ్ ప్యాడ్స్ ఆస్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సిటీ హెడ్ మెయిన్, శృతి ,టౌకీర్, శివ పాల్గొన్నారుద

బోడుప్పల్ నారాయణ పాఠశాలలో విద్యాప్రదర్శన కార్యక్రమం

బోడుప్పల్, ఫిబ్రవరి28 (క్విక్ టుడే న్యూస్):
బోడుప్పలో నారాయణ ఒలంపియాడ్ స్కూల్ లో విద్యా ప్రదర్శన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ చాప్స్ 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు తమ సైన్స్ మోడల్స్, చార్టులు, ప్రాజెక్టు, పరిశోధనలు వంటి విషయాలను ప్రదర్శించారు. ఈ విద్యావిధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ గ్రూప్ డైరెక్టర్ రమాదేవి, జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వర్, ఆర్ అండ్ డీ మహేశ్వరి హై స్కూల్ ఆర్ అండ్ డీ మనోహర్, ఈ కిడ్స్ ఆర్ అండ్ డీ మీన, కోఆర్డినేటర్ భవాని, ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ నూర్జహాన్, బోడుప్పల్ నారాయణ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సత్యవాణి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు ముఖ్య అతిథుల ఎదుట, తల్లిదండ్రుల ఎదుట వినయ విధేయతలతో నిలబడి తాము నేర్చుకున్న అంశాలను, శాస్త్రీయ నమూనాలను విజ్ఞాన శాస్త్ర సాంకేతికత, గణితం మరియు ఇతర అంశాలపై ప్రాజెక్టును ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను వారి సృజనాత్మకతను, వారి ప్రయోగ ప్రదర్శనలను చూసి ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం ఎంతగానో అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

సరూర్ నగర్, హయత్ నగర్ మండలాల్లో పర్యటన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, (క్విక్ టుడే న్యూస్), ఫిబ్రవరి 28 :
ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్, హయత్ నగర్ మండలంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాలు, అంగన్ వాడి కేంద్రాన్ని, విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ హాస్టల్, స్కూల్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతిలతో కలిసి గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా చైర్మన్ జాతీయ ఆహార భద్రతా చట్టం - 2013 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్ వాడీల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళికా బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. లబ్దిదారులకు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు,

పోషకాహారం కచ్చితంగా అందించాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించారు. లబ్దిదారులకు బియ్యం సకాలంలో అందుతున్నాయా, అక్రమాలు జరుగుతున్నాయా అనే వివరాలు తీసుకున్నారు. ఐసీడీఎస్, పీఎం పోషణ పథకాల అమలు, పోషకాహార సరఫరా నాణ్యత, ప్రసూతి ప్రయోజన పథకం అమలు, ఎన్ఎఫ్ఎస్ఏ కింద అర్హత కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు, సామాజిక తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి, నాణ్యత సంరక్షణ చర్యలపై చర్చించారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు పార దర్శకంగా, సకాలంలో లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు, విద్యార్థుల సమస్యలు తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్ వాడీల్లో పిల్లలతో పాటు గర్భిణులకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు అనంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డీఈఓ సుసిందర్ రావు, డీఎంహెచ్ఓ లలితా దేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి భూ హారతి

అయింది జనగామలో హరీష్ రావు

భూ భారతి కుంభకోణం పై సిట్ విచారణ జరపాలి - హరీష్ రావు

జనగామ, ఫిబ్రవరి 28 (క్విక్ టుడే న్యూస్):
జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ రోజు జనగామ లో మీడియా సమావేశం నిర్వహించారు, హరీష్ రావు మాట్లాడుతూ "భూ భారతి భూ హారతి అయ్యిందని" తెలిపారు, పేలని బాంబుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిషేధిత భూముల జాబితా 1 కోటి ఎకరాలకు చేరిందని, ఇది ఆన్లైన్ లో పెట్టడం లేదు, రాష్ట్రంలో విలువైన భూములు నిషేధిత భూముల జాబితాలో పెట్టి ,అనేక స్కాములు చేస్తున్నారు, 35 మండలాల్లో ఈ భూ భారతి స్కామ్ జరిగింది, బి ఆర్ ఎస్ నాయకులపై సిట్ లు , సిఐడి లు వేస్తారు కానీ ,భూ భారతి లో వేయడం లేదు, 35 మంది పై కేసు పెట్టి కేసు ను నీరు గార్చారు భూ భారతి పోర్టల్ ఎడిట్ చేసే అవకాశం ఒక ఆర్డీవో, ఎమ్మార్వో కు ఉంది కాని ఒక ఆపరేటర్ ఎలా చేస్తాడు, ఇందులో అనేక అధికారిలు,నాయకులు ఉన్నారు, దీనిపై సీట్ వేయాలి అని పేలని బాంబుల మంత్రిని డిమాండ్ చేస్తున్నాము, రాష్ట్ర ప్రభుత్వ ఖజానా కు గండి పడితే, ముఖ్యమంత్రి ఎందుకు రివ్యూ చేయలేదు పొంగులేటి అంటే ముఖ్యమంత్రి కి భయమా, అందాల పోటీలు, ఫ్యూచర్ సిటీ లో వేళా కోట్లు ఉంటాయి కానీ రైతు బంధు ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నాడు.8 లక్షల 92 వేల మంది సాదా బైనామ కు అప్లై చేస్తే ఒక్కరికి చెయ్యలేదు, ఎల్ఆర్ఎస్ ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యక ఎస్సీ, ఎస్టి ల 1 లక్షా ఎకరాల భూములు లాక్కున్నరూ, సాదబైనమలో అమ్మిన అతను ఆపిడవిత్ ఇవ్వాలి అని మోసం చేస్తున్నారూ, పేలని బాంబుల మంత్రి ఎన్ఐసి సాఫ్ట్ వేరు అన్నారు ఎందుకు అవినీతి జరుగుంది, పాసు బుక్కలకు 300 వసూలు చేస్తూ, ఒక్కరికి పాసు పుస్తకాలు ఇవ్వడం లేదు, భూ భారతి ఎందుకు పేయిల్ అయ్యింది 48 మంది పై కేసులు

పెట్టి,15 మందినే ఎందుకు అరెస్టు చేశారు, ప్రతిపక్షాలపై పగ పట్టుడు, పేదల ఇల్లు కులగొట్టుడు.కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని 2 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంత్రుల,ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి అన్నదమ్ముల ఆస్తులు పెరుగుతున్నయి, కెసిఆర్ 2 పంటలకు నీళ్లు ఇచ్చాడు మీరు ఒక్క పంటకు 5 రైతు బంధు లకు ,2 ఇచ్చి మూడు ఎగపెట్టడు, నాట్లకు కెసిఆర్ రైతు బంధు వేస్తే, ఓట్ల కు మాత్రమే రైతు బంధు ముఖ్యమంత్రి ఇస్తున్నారు.భూ భారతి పై సీట్ వేయాలి అని ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాము.సాదా బైనమ పై పెట్టిన ఆపిడవిత్ ఎత్తి వేయాలి అని మన నీళ్ళను మనకు ఇవ్వడం లో నీళ్ల మంత్రి, ముఖ్యమంత్రి పేయిల్ అయ్యారు.ఇప్పటకి అయిన ఆంధ్రప్రదేశ్ నీళ్ల తరలించడం ఆపక పోతే హైదరాబాద్ కు నీటి సమస్య వస్తుంది.ఇందిరమ్మ భరోసా, రాజీవ్ యువ వికాసం ఎందుకు అటుకు ఎక్కింది.వీటి విషయం లో హస్తం మేండి చెయ్యి అయి పోయింది.రైతులకు ఇచ్చిన నోటీసులు వెనుకకు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

శనివారం రోజున మహాత్మ జ్యోతిబా పూలే ఉమెన్స్ డిగ్రీ కళాశాల, స్టేషన్గన్పూర్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.

జనగామ, ఫిబ్రవరి 28 (క్విక్ టుడే న్యూస్):
శనివారం రోజున మహాత్మ జ్యోతిబా పూలే ఉమెన్స్ డిగ్రీ కళాశాల, స్టేషన్గన్పూర్

ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలోని పాత వి బి ఐ టీ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.స్టేషన్గన్పూర్, ములుగు మరియు మహబూబాబాద్ జిల్లా కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు శాస్త్రీయ ప్రయోగాలు, నమూనాలు ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, శక్తి సంరక్షణ, సాంకేతిక ఆవిష్కరణలు వంటి అంశాలపై రూపొందించిన మోడల్స్ ఆకట్టుకున్నాయి.సైన్స్కు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ హాజరయ్యారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను సందర్శించి వారి ప్రతిభను ప్రశంసించారు.దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ కూడా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఇట్టి కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి, ములుగు, మహబూబాబాద్ జిల్లా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎన్ చారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీజేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్ గా ఆర్. చంద్ర



శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 28, (క్విక్ టుడే న్యూస్) :
ప్రభుత్వ ఉద్యోగుల విభాగానికి చెందిన ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీజేఏసీ) శ్రీ సత్యసాయి జిల్లా సెక్రటరీ జనరల్ గా కొత్త చెరువుకు చెందిన ఆర్. చంద్ర ఎన్నికయ్యారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న చంద్రను జేసీసీ నాయకులు సెక్రటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ చంద్ర మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో సెక్రటరీ జనరల్ గా ఎంపికచేసిన ఏపీజేఏసీ నాయకులకు, ఉద్యమంలో తన వెన్నంటి ఉన్న ఏపీటీఎఫ్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

చోళసముద్రంలో ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు

అనంతపురం, ఫిబ్రవరి 28, (క్విక్ టుడే న్యూస్)
: కూడేరు మండలంలోని చోళసముద్రంలో ఎంపీయూపీ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏడో తరగతి విద్యార్థి ప్రశాంత్ ఊపిరితిత్తులు - గుండెలలో రక్త ప్రసరణ వ్యవస్థను నమూనా తో చక్కగా ప్రదర్శించాడు. ఇంకా పలువురు విద్యార్థులు వివిధ సైన్సు ప్రయోగాలు, నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి మహమ్మద్ గౌస్, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, మురళీ ప్రసాద్, సర్పంచ్ రమాదేవి , మండల కన్వినర్ మురళి, ఉపాధ్యాయులు ప్రసాద్, కుళ్ళాయస్వామి, మల్లికార్జున రెడ్డి, హరేంద్రరెడ్డి, చంద్రశేఖర్, రాధాలక్ష్మి , చంద్రకళ, గ్రామప్రజలు పాల్గొన్నారు.